# ఆర్మూర్ నీటి పారుదల శాఖలో ఇష్టారాజ్యం

- సమయపాలన పాటించని సిబ్బంది



ఆర్మూర్, నవంబర్ 09, (మనం న్యూస్) : ఆర్మూర్ పట్టణంలోని నీటి పారుదల శాఖ ఎస్ఈ సర్కిల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఆర్మూర్ పట్టణంలోని కొత్త బ స్టాండ్ ఎదురుగా నీటి పారుదల శాఖ ఎస్ఈ సర్కిల్ కార్యాలయం ఉంది. ఈకార్యాలయంలో 26 మంది అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తుంటారు. ఈకార్యాలయంలో అవసరం కంటే అధనంగా ఉద్యోగులు ఉన్నారు. కార్యాలయంలో సరిపోయేంత సిబ్బంది ఉన్న ఈ మధ్య ఇద్దరు విఆర్వోలు, మరో ఇద్దరు కారుణ్య నియామకాలతో నియామకమైన వారు విధుల్లో చేరారు. ఈకార్యాలయంలో పని తక్కువ, సిబ్బంది ఎక్కువగా ఉన్నారు. ఈకార్యాలయంలోని ఏటిఓ ఉమా శంకర్ జగిత్యాలకు డిప్యూటేషన్ కు వెళ్లగా జూనియర్ అసిస్టెంట్ యాదగిరి నిజామబాద్‌లోని సీఈ కార్యాలయంలో డిప్యూటేషన పై వెళ్లారు. ఒకే చోట నీటిపారుదల శాఖ ఎస్ఈ సర్కిల్‌తో పాటు ఈఈ కార్యాలయం, ఆర్మూర్ డిఈ కార్యాలయాలు ఉంటాయి. ఈకార్యాలయాలో సిబ్బంది సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యాంగా కార్యాలయానికి వచ్చి వెళుతుంటారని పలువురు పేర్కొన్నారు. ఈమూడు కార్యాలయాలలోని సిబ్బందిపై అజమాయిషి లేకపోవడంతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా కార్యాలయం సాగుతుంది. ఇప్పటికైనా నీటి పారుదల శాఖ కార్యాలయాలలోని ఎస్ఈ, ఈఈ లు చొరవ చూపి ఇష్టారాజ్యాంగా కోనసాగుతున్న కార్యాలయాల లోని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**సమయపాలన పాటించని వారిపై చర్యలు**

**నీటి పారుదల శాఖ ఎస్ఈ యశస్విని**

ఆర్మూర్‌లోని నీటి పారుదల శాఖ ఎస్ఈ సర్కిల్ కార్యాలయంలో సిబ్బంది సమయపాలన పాటించనట్లయితే చర్యలు తీసుకుంటాను. తాను కార్యాలయంలో రెగ్యులర్‌గా ఉండకపోవడానికి కారణం ఫీల్డ్‌లో వెళ్లడమేనన్నారు. తాను కాళేశ్వరం 21ఏ ప్యాకేజి పనులతో పాటు హైదరాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఉన్న పనులను పర్యవేక్షిస్తున్నానున. దీని వలన కార్యాలయంలో రెగ్యులర్‌గా ఉండడంలేదన్నారు. దీన్ని అవకాశంగా తీసుకుని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.

## హంగు, ఆర్భాటం లేకుండా కెటిఆర్ నామినేషన్




సిరిసిల్ల, నవంబర్ 9, (మనం న్యూస్): బిఆర్ఎస్‌కు కంచుకోటలా ఉన్న సిరిసిల్లాలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 11:20 గంటలకు హెలికాప్టర్‌లో సిరిసిల్లకు చేరిన కేటీఆర్ ముఖ్య నేతలతో కలిసి జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ఆఫీసులో 11:50 గంటలకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకనాటి కాకతీయ సామ్రాజ్యం కర్ణాటకకు సామంత రాజ్యంగా కావా లా. ...కరెంటు కాలాల కాంగ్రెస్ కావాలా...నీళ్ళు కావాలా కన్నీళ్లు కావా లా... కెసిఆర్ స్కీములు కావాలా...కాంగ్రెస్ స్కాములు కావాలా ఆలోచించండని పేర్కొన్నారు. 55 ఏళ్లు అధికారం ఇచ్చిన ఏమీ చేయని కాంగ్రెస్ కు ఓటు వేస్తారా... సిరిసిల్లాను సంక్షేమంతోపాటు అభివృద్ధి చేసిన తనను గెలిపిస్తారాఆలోచించండన్నారు. పది ఏండ్ల పాలనలో కెసిఆర్ ఎన్నడూ కుల రాజకీయాలు, మత విధ్వంసాలకు తెర తీయలేదని, ఇప్పుడు కుల, మత పిచ్చిగాళ్లను ఓటు వేసి గెలిపించి వాటికి తావిద్దామా ఆలోచించాలని కోరారు. రాజకీయంగా జన్మనిచ్చి రాష్ట్రంలో, దేశంలో, విదేశాల్లో గుర్తింపు నిచ్చింది సిరిసిల్ల అని, సిరిసిల్ల ప్రజల ప్రజా ప్రతినిదిగా చెప్పుకోవడానికి గర్వ పడుతున్నానన్నారు. 15 ఏండ్లగా అవినీతి రహితంగా పని చేసి, సిరిసిల్ల ముఖ చిత్రం మార్చామన్నారు. ఐదవ సారి నామినేషన్ దాఖలు చేశానని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల అభ్యర్థుల గెలుపు కోసం తిరుగుతున్నానని, గడప గడపకు తిరగక పోయిన ఇంటింటికి ప్రగతి నివేదిక పంపుతున్ననని, గులాబి దండు నాకు అండగా ఉందని గౌరవప్రదమైన మెజారిటీతో గెలిపిస్తారాని నమ్ముతున్నానన్నారు. గతంలో తప్పు చేసి 55 ఏళ్లు బాధపడ్డామని, మళ్ళీ తప్పు చేస్తే మరో యాభూ ఏండ్లు బాధపడవలసి వస్తుందన్నారు. ప్రలోభాలకు లొంగి కాంగ్రెస్ కు ఓటు వేస్తే మళ్ళీ డిల్లీ మోచేతి నీళ్ళు తాగే పరిస్తితి వస్తదని, సిరిసిల్ల ప్రజలు చైతన్య వంతమైన ప్రజలని, సిరిసిల్ల ప్రజల కోసం పనిచేసిన నన్ను మళ్ళీ భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## హుజూరాబాద్ కీర్తి పతాక మరోసారి ఎగురబోతోంది

- ఎవరెన్ని కోట్లు పంచినా ప్రజలు నావైపే అన్నది మరోసారి నిరూపిస్తా..
- కాషాయ జెండాను మరోసారి రెపరెపలాడిస్తా
- హుజురాబాద్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్




హుజురాబాద్ టౌన్, నవంబర్ 9, (మనం న్యూస్): ఈ ఎన్నికల్లోనూ హుజురాబాద్ కీర్తి పతాక మరోసారి దేశ వ్యాప్తంగా ఎగురబోతోంది.. వ్యాపారంలో సంపాదించిందొకరు.. దోచుకున్న పైసలతో మరొకరు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.. మీ బిడ్డగా ఏడు సార్లు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించారు.. మరోసారి ఆశీర్వదించండి.. అందరూ తలెత్తుకునే విధంగా హుజురాబాద్ పేరును నిలబెడతా.. అంటూ హుజురాబాద్ ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. గురువారం హుజురాబాద్ బి జెపి అభ్యర్థిగా ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సహాయ మంత్రి జితేందర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నామినేషన్ సమర్పించిన అనంతరం ఆర్డీవో కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఈటల మాట్లాడుతూ తనకు ఊహ తెలిసినప్పటి నుంచి హుజురాబాద్‌లో కాంగ్రెస్ గెలవలేదన్నారు. కాళేశ్వరం నుంచి తీసుకొచ్చిన పైసలను బిఆర్ఎస్ పంచిపెడుతోందని ఆరోపించారు. కులసంఘాల భవనాలకు పైసలు ఇస్తే తీసుకోండి.. పెద్దమ్మగుళ్ళకు, ఎల్లమ్మగుళ్ళకు, పోచమ్మగుళ్ళకు, బీరన్న గుళ్ళకు పైసలిస్తే తీసుకోండి.. రోడ్లకి ఇచ్చిన ప్రొసీడింగ్‌లను అమలు చేయాలని గల్లా పట్టుకుని అడగండి అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. హుజురాబాద్ ప్రజలపై ప్రేమలేక తాను గజ్వేల్‌కు పోలేదని, నరకం చూపించిన కెసిఆర్‌ను కొట్టేందుకు పోతున్నానని ఈటల వ్యాఖ్యానించారు. మానుకోటలో మా మీద బుల్లెట్లు కురిపించి రక్తాన్ని కళ్ళ చూసి, జిప్పు తీసి చూపించిన వాడి పేరును అమరవీరుల స్థూపం మీద పెట్టించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. మరోసారి తనను ఆశీర్వదించి ఘన విజయాన్ని అందించాలని ఈటల విజ్ఞప్తి చేశారు.

## ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష



సుల్తానాబాద్, నవంబర్ 09, మనం న్యూస్ : సుల్తానాబాద్ పట్టణం 15వ వార్డ్ పూసలరోడ్‌లో గురువారం 74వ రోజు మన ఊరు ఉష కార్యక్రమం నిర్వహించారు. బీఎస్పీ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ బిఆర్ఎస్,కాంగ్రెస్,ప్రభుత్వాలు చేస్తున్న దోపిడీని ప్రజలకు బీఎస్పీ అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ పదేళ్లలో దోచుకున్న ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చుపెట్టి అధికారం చేజించుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గ్యారెంటీ హామీలు అని చెప్పుకొని తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు కావాలంటే,అర్హులైన నిరుపేదలకు ఎకరం భూమి పంచాలంటే, చదువుకునే నిరుపేద పిల్లలకు నాణ్యమైన విదేశీ విద్య అందాలంటే, బహుజన బతుకులు మారాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అలాగే ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా అన్నారు. అనంతరం సుల్తానాబాద్ పట్టణానికి చెందిన పలువురు యువకులు,మహిళలు పెద్ద ఎత్తున పార్టీలో చేరగా దాసరి ఉష వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్‌పటేల్, సుల్తానాబాద మండల అధ్యక్షులు బోయిని రంజిత్, మండల కోశాధికారి అల్లెపు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు తోట మదు, బీఎస్పీ నాయకులు పెద్దపల్లి మాజీ జెడ్పిటిసి ఈర్ల కొమురయ్య, పెద్దపల్లి జెడ్పిటిసి బండారి రామ్మూర్తి, సుల్తానాబాద్ మాజీ వార్డ్ మెంబర్లు జువాజ్జి సంపత్, కొండ రజిత, రోహిత్, సంజీవ్, కొలిపాక లత, అల్లేపు శృతి, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ నామినేషన్ దాఖలు



ధర్మపురి, నవంబర్ 09, మనం న్యూస్ : ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి కొప్పుల గురువారం రోజున నామినేషన్ దాఖలు చేశారు. తొలుత ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ర్యాలీగా బయలుదేరి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ నామినేషన్ దాఖలు చేశారు. ధర్మపురిలో జనసంద్రం పోటెత్తింది. బిఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత,నియోజకవర్గం కు చెందిన జెడ్పిటిసి సభ్యులు బాధినేని రాజేందర్,పుస్కూరి పద్మజ,మండల పరిషత్ సభ్యులు ముత్యాల కరుణశ్రీ,బలరాంరెడ్డి,డిసిఎం ఎస్ చైర్మన్ ఎల్లా శ్రీకాంత్‌రెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ సంగి సత్తేమ్మ,పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,మండల,గ్రామపార్టీ అధ్యక్షులు పార్టీ నేతలు నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. నామినేషన్ వెల్లువెత్తిన జనాభిమానం వెల్లు వేత్తింది. అడుగడుగునా డప్పుచప్పుళ్లు, కోలాటాలు, తప్పెట్లు,బతుకమ్మలు కోలాటలతో మహిళలు ముందు నడిచారు. ధర్మపురి విధులన్నీ గులాబీ మాయం అయ్యాయి.రోడ్లకు ఇరువైపులా నియోజకవర్గం వ్యాప్తంగా తరలివచ్చిన కార్యకర్తలతో సందడిగా మారింది.

## ఈటల నామినేషన్‌కు తరలిన బిజేపి శ్రేణులు




వీణవంక, నవంబర్ 09, (మనం న్యూస్): మండలంలోని ఆయా గ్రామాల బిజేపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థిగా హుజురాబాద్ డివిజనల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రాజుకు దాఖలు చేసిన అసెంబ్లీ నామినేషన్ కు భారీగా తరలివెళ్లారు. వెళ్లిన వారిలో నాయకులు మాడ గౌతమ్‌రెడ్డి, రామిడి ఆదిరెడ్డి, గాలేటి సురేందర్‌రెడ్డి, పుప్పాల రఘు, నర్సింహరాజు, కొల్లూరి బాపురావు,ఎనగంటి శ్రీనివాస్, గొట్టిముక్కల రవీందర్‌రావు, మోరే స్వామి, గాజుల సమ్మయ్య, విజయ్‌రెడ్డి, మొర్తాల రఘువరణ్, దాగు అశోక్‌రెడ్డి, మోటం వెంకటేష్, అబ్దుల్ అఖిల్, బొంగోని సదానందం తదితరులుఉన్నారు.

## గల్ఫ్ కార్మికుల పక్షాన దొనికేని కృష్ణ నామినేషన్ దాఖలు




రాజన్న సిరిసిల్ల, నవంబర్ 9, (మనం న్యూస్) : గల్ఫ్ కార్మికుల పక్షాన సిరిసిల్ల నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా జీడబ్ల్యూఏసి కన్వీనర్ దొనికెని కృష్ణ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో గల్ఫ్ కార్మికుల కుటుంబాలతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గల్ఫ్ కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సిరిసిల్లలో మంత్రి కేటీఆర్‌పై పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు.గల్ఫ్ కార్మికుల ఆశీర్వాదంతో నామినేషన్ దాఖలు చేశానని తెలిపారు.గల్ఫ్ సమస్యల పరిష్కారం కోసం ఎన్నోసార్లు ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని అవేదన వ్యక్తం చేశారు.జీవనోపాధి కోసం పరాయి దేశం వెళ్లి చనిపోయిన వేలాది మంది గల్ఫ్ కార్మికుల అత్మకు శాంతి చేకూరాలంటే సిరిసిల్లలో మంత్రి కేటిఆర్‌ను ఓడించాలన్నారు.స్వరాష్ట్రం వచ్చాక కార్మికుల కోసం ఎన్నారై పాలసీ అమలు చేసి కార్మికులను అన్ని విధాలుగా అదుకుంటామని కేసిఆర్ మోసం చేశారని మండిపడ్డారు. ఎన్నారై పాలసీ సాధించనంత వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కృష్ణ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గల్ఫ్ సంఘాల నేతలు,కార్మికులు,మహిళలు పాల్గొన్నారు.

## ధర్మపురికి పాదయాత్రగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



వెల్గటూర్, నవంబర్ 09, (మనం న్యూస్) : మంత్రి కొప్పుల ఈశ్వర్ నామినేషన్ కు వెల్గటూర్ మార్కెట్ కమిటి చైర్మెన్ పత్తిపాక వెంకటేష్ ఆధ్వర్యంలో వెల్గటూర్ ఉమ్మడి మండల నాయకులు, కార్యకర్తలు రాజక్కపల్లి గ్రామం నుండి ధర్మపురి లక్ష్మి నరసింహస్వామి ఆలయం వరకు 18 కిలోమీటర్లు పాదయాత్ర చేయగా మార్గమధ్యలో ఈశ్వర్ కుమార్తె నందిని పాదయాత్రలో పాల్గొన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానంలో మంత్రి మళ్లి విజయం సాధించాలని కోరుతూ ముడుపు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నామినేషన్ కార్యక్రమాంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు రియా జ్, ఎండపల్లి యూత్ కన్వీనర్ రామగిరి మల్లేషం, బారస సోషల్ మీడియా కోఆర్డినేటర్ చొప్పదండి సురేందర్, వన్నెల దామోదర్, కుషనపల్లి రవీందర్, బత్తిని భరత్, ధర్మాజి సతీష్, కూస మధుకర్, కోల చరణ్ గౌడ్, గాజుల బానేష్, చొప్పదండి సంతోష్, సీనియర్ నాయకులు ద్యావనపల్లి ఎల్లయ్య, రామిళ్ల సునీల్, అల్లె వెంకటేష్ యాదవ్, యాగండ్ల తిరుపతి, పడిదం వెంకటేష్, రంగు భూమయ్య, ఉపరపు సతీష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరిక

- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పుట్ట మధుకర్



మంథని, నవంబర్ 09, మనం న్యూస్ : మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ మంథని సమ్మయ్య,యువకులు జాగరి దేవేందర్,మేకల రాజశేఖర్, దుండ్ర ఉదయ్ కిరణ్,జంబోజు రంజిత్,పొయిల రాజశేఖర్,దువాసి సమ్మయ్యలు గురువారం పుట్ట మధు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై అయనకు అండగా నిలువాలని బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి,పేద ప్రజలకు అండగా నిలుస్తున్న పుట్ట మధుకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాభీజెండా ఎగురవేస్తామని పుట్ట మధు గెలుపు ఖాయమని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న ఓదాల సర్పంచ్ ఎడ్ల పద్మ బాపు,గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నమోతులకు సమ్మయ్య, వార్డు సభ్యులు వేముల రాజేందర్, కటుకు బాపు,వేముల లక్ష్మయ్య, చీపిరిశెట్టి సమ్మయ్య, దువాసీ సంతోష్,దువాసి సదయ్య, మోత్కు రమేష్,దువాసి రమేష్, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో ఖాళీ అయిన టిడిపి

- సైకిల్ దిగి కారెక్కిన టిడిపి నాయకులు
- పుట్ట మధుకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక



మంథని, నవంబర్ 09, మనం న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంథనిలో తెలుగుదేశం పార్టీ ఖాళీ అయింది. అనేక ఏండ్లుగా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న నాయకులంతా ఆ పార్టీని వీడారు. రెండు రోజుల క్రితం మంథనిలో జరిగిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ సమక్షంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ మాదిటి శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ క్రమంలో రెండు రోజుల గడువులోనే ఆ పార్టీలో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు టిడిపికి గుడ్ బై చెప్పారు. మంథని తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు మెండే రాజయ్య,మెండే లక్ష్మీ,బడుగు మహేష్,మట్ట శంకర్, మంథని సమ్మయ్యతో పాటు పలువురు నాయకులు సైకిల్ దిగి కారెక్కారు. గురువారం వారికి బిఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న నన్ను ఆశీర్వదించండి

- నాగినేని జగదీశ్వరావు




మంథని, నవంబర్ 09, మనం న్యూస్ : మంథని అసెంబ్లీ నియోజకవర్గం స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న నన్ను నియోజకవర్గంలోని ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి నాగినేని జగదీశ్వరరావు కోరారు. మంథనిలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుడైన తనకు దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు వికలాంగుల సమస్యలు కూడా తెలుసన్నారు. మంథని నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు మంథని నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మంథని అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్నానన్నారు. నియోజకవర్గ ప్రజలు తనను ఓటు ద్వారా ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల వంశీ,నెరేటి రాజేంద్రప్రసాద్,మెరుగు రవి, సాగర్, నరేందర్, రాజు, రాజకుమార్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన సర్పంచ్ దుబ్బయ్య



ధర్మపురి, నంబర్ 09, మనం న్యూ స్: ధర్మపురి మండలం మనం న్యూస్ మండలంలోని రామయ్యపల్లె గ్రామపం చాయతీ సర్పంచ్ మెడపట్ల దుబ్బయ్య గురువారం రోజున బిఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం సర్పంచ్ దుబ్బయ్య మాట్లాడుతూ మాదిగ కులానికి చెందిన నన్ను అడుగడుగునా అవమానిస్తున్నారని సరైన గౌరవం ఇవ్వకపోవడంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో, కుస్తీ ఎంపిక పోటీలు



లక్షెట్టిపేట్, నవంబర్ 9, (మనం న్యూస్): స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ అండర్ 19 ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి ఖో-ఖో, ఎంపికపోటీలు మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో గురువారం బాలబాలికలకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అదిలాబాద్, నిర్మల్,ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల నుండి 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలలో ఎస్జీఎఫ్ అండర్ 19 సెక్రెటరీ బాబురావు విద్యార్థులనూ ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని తెలిపారు .ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపాల్ గౌతమ్ కుమార్ రెడ్డి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. క్రీడాకారులను ఏటీపీ సునీత, డి డబ్ల్యు ఓ వనిత, పిడిలు రాజేష్, మల్లిక, రాజేశం, పిఈ టీలు కార్తీక్, మమత, ఝాన్సీ, వరలక్ష్మి అభినందించారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు డబ్బులు ఇప్పించి న్యాయం చేస్తా

- ఈ నెల 11న రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి...
- రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్...



గోదావరిఖని, నవంబర్ 9, (మనం న్యూస్): ఈ ఎన్నికల్లో తమను గెలిపిస్తే దళారుల చేతిలో మోసపోయిన ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు డబ్బులు ఇప్పించి న్యాయం చేస్తానని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.గురువారం దుర్గానగర్‌లోని లక్ష్మి ప్రసన్న గార్డెన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మక్కాసింగ్ మాట్లాడుతూ ఈనెల 11న రామగుండం ప్రాంతానికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వస్తున్నారని, గోదావరిఖనిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభను పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజలు, నిరుద్యోగులు,మహిళలు, వ్యాపారవేత్తలు, సంఘటిత, అసంఘటిత కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే బొందల గడ్డగా మారిన రామగుండం ప్రాంతాన్ని స్మార్ట్ సిటీగా నిర్మిస్తామన్నారు. బిపిఎల్ ప్లాంటును పునర్నిర్మాణం చేస్తామని, సింగరేణి కార్మికుల్లో సొంత ఇంటి కల నెరవేరుస్తామని, సింగరేణిలో పని చేసి రిటైర్డ్ అయిన కార్మికులకు 250 గజాల స్థలం కేటాయిస్తామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సింగరేణి స్థలంలో ఇల్లు కట్టుకున్న 18 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇప్పించామని, మిగిలిన 11 వేల మందికి కూడా పట్టాలు ఇప్పిస్తామని అన్నారు. అలాగే ఆర్ఎఫ్సిఎల్ లో పనిచేస్తున్న బీహారీలు, బహారీలను తరిమికొట్టి, స్థానికులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మక్కాన్సింగ్ హామీ ఇచ్చారు. రామగుండం ప్రాంతలోని బూడిద, ఇసుక దందా స్థానిక ఎమ్మెల్యేకు ఏటీఎంలా పనిచేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పాతపెల్లి ఎల్లయ్య, మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, తిప్పారం శ్రీనివాస్, చుక్కల శ్రీనివాస్, తౌటం సతీష్, పెంచాలా తిరుపతి, మారెల్లి రాజిరెడ్డి, పెండ్యాల మహేష్, బెంద్రం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో 27 నామినేషన్లు




నస్పూర్, నవంబర్ 9, (మనం న్యూస్): మంచిర్యాల జిల్లాలో 27 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి గడ్డం వివేకానంద(2సెట్లు), బిఆర్ఎస్ పార్టీ నుండి బాల్క సుమన్(2సెట్లు), స్వతంత్ర అభ్యర్థిగా జాడి ఎసయ్య, బీజేపీ పార్టీ నుండి దుర్గం అశోక్, సోషలిస్ట్ పార్టీ (ఇండియా) అభ్యర్థిగా మోతె రాజలింగ్, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా నందిపాటి రాజు, మంచిర్యాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నడిపెల్లి దివాకర్ రావు(2సెట్లు) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బీజేపీ అభ్యర్థిగా వెరబెల్లి రఘునాథ్, స్వతంత్ర అభ్యర్థులుగా మహమ్మద్ కలీం, అందె మంగ, తాళూరి వెంకటేశ్వర్లు, ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థిగా ఎదునూరి రమేష్, బెల్లపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గడ్డం వినోద్, స్వతంత్ర అభ్యర్థిగా దుర్గె ఈశ్వర్(2సెట్లు), బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దుర్గం చిన్నయ్య(2సెట్లు), బీజేపీ అభ్యర్థిగా అమురాజుల శ్రీదేవి, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా అమరాజుల రాజేశ్వర్, స్వతంత్ర అభ్యర్థిగా పెరుగు రవీందర్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా గొగర్ల శంకర్ లు నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు.

# మాట తప్పం... మడమ తిప్పం

- కాంగ్రెస్ అంటే స్కీములు ..... బిఆర్ఎస్ అంటే స్కాములు
- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు





జమ్మికుంట, నవంబర్ 9, (మనం న్యూస్): మాటతప్పం మడమ తిప్పం ఇది కాంగ్రెస్ పార్టీ నైజం.. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో హస్తం హవా కొనసాగుతుంది.. ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలోని ప్రతి గడపగడపకు ఆరు గ్యారెంటీలను వంద రోజులలో చేర్చే విధంగా కృషి చేస్తాం.. అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఒడితల ప్రణవ్ బాబు ప్రజలను కోరారు. గురువారం జమ్మికుంట మండలంలోని నగురం, నాగారం, తనుగుల గ్రామాల్లో ప్రజాశీర్వాద ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బీఆర్ఎస్ సామాన్య ప్రజల నుండి మొదలు పెడితే ఉద్యోగ, నిరుద్యోగులను సైతం మభ్యపెడుతూ కాలం వెళ్ళదీసి చేతులు దులుపుకుందని తీవ్రంగా దుయ్యబట్టారు. కాంగ్రెస్ అంటే స్కీములు, బిఆర్ఎస్ అంటే స్కాములు అని ఇకనైనా ప్రజలు ఆలోచించి రానున్న ఎన్నికల్లో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా అందరు ఆశీర్వదించాలని ప్రణవ్ బాబు కోరారు.

### నియంతల పాలనలో నిండా మునిగిన రైతన్నలు

రాష్ట్రంలో నియంతల పాలన నడుస్తుందని వారి పాలనలో అన్నదాతలు నిండా మునిగారని దానికి నిదర్శనమే మానేరులో నిర్మించిన నాసిరకమైన చెక్ డ్యామ్ అని అన్నారు. రైతులకు రెండు పంటలకు సరిపడా నీటి నిల్వ కోసం నిర్మించిన చెక్ డ్యాములు మానేరులో కొంచెం వరద తాకిడికే చెల్ల చేదురైపోయి అన్నదాతకు చాలా నష్టం కలిగించాయి అని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించినట్లయితే రైతన్నల సంక్షేమం కోసం ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తుందని దానికి తగిన ప్రణాళికలు కాంగ్రెస్ పార్టీ రూపొందించిందని ఈ సందర్భంగా గ్రామంలోని రైతులకు ప్రణవ్ బాబు విన్నవించారు.

### మహిళా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

మహిళా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మహిళలు సుభిక్షంగా ఉంటేనే ఇల్లు చక్కదిద్దుతుందని తద్వారా గ్రామం ,రాష్ట్రం తో పాటు దేశం కూడా సుభిక్షంగా ఉంటుందని మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెద్దపీట వేసిందని ఈ సందర్భంగా మహిళలకు తెలియజేశారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి మహిళకు నెల నెల రూ2500 అకౌంట్లో జమ చేస్తామని ,రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మహిళ ఉచిత బస్సు ప్రయాణం చేసే విధంగా అవకాశం కల్పించామని, మహిళలు అరిగోస పడకుండా ఉండడానికి రూ 500 కే గ్యాస్ సిలిండర్ను కూడా అందించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు . మహిళలు ఆనందంగా ఉంటే అన్ని రంగాలలో ముందుకు వెళ్తారని మహిళామూర్తులంతా ఏకమై మీ బిడ్డ లాంటి నన్ను ఆశీర్వదించాలని మహిళామణులను కోరారు .నియోజకవర్గంలోని యువతకు ప్రతి మండలానికి ఒక డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేసి యువత నైపుణ్యాభివృద్ధి సాధించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి తుమ్మేటి సమ్మిరెడ్డి కసబోజుల వెంకన్న ఎర్రబెల్లి రాజేశ్వరరావు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి చిన్నయ్య




బెల్లంపల్లి, నవంబర్ 9, (మనం న్యూస్): బెల్లంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థిగా దుర్గం చిన్నయ్య నామినేషన్ దాఖలుచేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా అదనపు కలెక్టర్ బి. రాహుల్ తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూనియోజకవర్గాన్ని విద్య, వైద్యం, వ్యవసాయంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటం జరిగిందని ప్రజలు ఆశీర్వదించి మళ్లీ అవకాశం ఇస్తే బెల్లంపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందన్నారు. ప్రజలు తనను మరొక సారి ఎమ్మెల్యేగా గెలిపిస్తారని అన్నారు.

# జోరుగా సాగిపోతున్న ప్రచారం

- అభివృద్దిని చూసి మళ్లీ ఆదరించండి
- ఘనంగా నామినేషన్ల ప్రక్రియ



నిజామాబాద్ రూరల్, నవంబర్ 09(మనం న్యూస్) : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా గురువారం బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానుల కోలాహలంతో నిజామాబాద్ ఎమ్మెల్యే అభ్య ర్థి నివాసంలో, పట్టణంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఉదయం ప్రతిసారి మొదటి సారిగా సారంగాపూర్ ఆంజనేయ ఆలయంలో ఆంజనేయస్వామిని, ఇష్టదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని నామినేషన్ పత్రాలను స్వామి వారి పాదాల వద్ద ఉంచి పూజలు నిర్వహించారు. తదుపరి ఆయన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి యజ్ఞ హోమాలు, పూజలు చేశారు. అనంతరం నామినేషన్ పత్రాలను సరిచేసుకుని నివాసం నుండి నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటంబ సభ్యులతో కలిసి నిజామాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారి గుండా ర్యాలీగా నిజామాబాద్ ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి రిటర్నింగ్ ఆఫీసర్ కు రెండు సెట్ల నామినేష్ పత్రాలను అందజేశారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నామినేషన్ ధాఖలకు విచ్చేసిన శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరిగే ఓటింగ్‌కు సంబంధించి నామినేషన్ల ఘట్టం నేటి నుండి మొదలైందని, ప్రజాస్వామ్యంలో 5 సంవత్సరాలకు ఒక సారి ఎన్నికలు జరుగుతాయని, ఇది రాచరిక వ్యవస్థ కాదని, శాసన సభ్యుడు పదవి పవిత్రమైనదని, పదవిలో ఉన్న వారు హుందాగా ఉండాలన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధి ప్రజల కోసం పనిచేయాలని, ప్రజలు నచ్చి, మెచ్చే విధంగా ఉండి ప్రజా సమస్యలపై పనిచేస్తానని అన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో నేను అదే స్ఫూర్తితో పనిచేస్తున్నానని, శాసనసభ్యుడిగా పోటి చేయడం ఇది ఆరవ సారి, నాలుగు సార్లు ప్రజలు గెలిపించారని, యువకులు, ప్రజల సహకారంతో ఈ సారి కూడా ఘన విజయం సాధించి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో మరోసారి ప్రజల సేవకు పునరంకితం అవుతానని గత 10 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఆదర్శంగా ఉన్నాయని, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకం అందుతుందని అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి ఎవరితో జరుగుతందో ప్రజలకు పూర్తి అవగాహన ఉన్నదని ఎవరిని గెలిపించాలో ప్రజలకు తెలుసని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు, మాజి ఎమ్మెల్సీ నిజామాబాద్ రూరల్ ఎలక్షన్ ఇంచార్జ్ గంగాధర్ గౌడ్, దర్పల్లి జెడ్పిటీసీ జిల్లా ఒలంపిక్ ఉపాధ్యాక్షులు బాజిరెడ్డి జగన్మోహన్, డిసిఎంఎస్ చైర్మెన్ సాంబారి మోహన్, నూడ చైర్మెన్ ఈగ సంజీవరెడ్డి, వివిధ మండలాల నుండి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం



సుల్తానాబాద్, నవంబర్ 09, మనం న్యూస్ : భారతీయ జనతాపార్టీ సుల్తానాబాద్ మున్సిపాలిటీ పట్టణశాఖ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలు, వివిధ మోర్చల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రల సమావేశం సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని శ్రీ వేణుగోపాలస్వామి, ఆలయంలో బిజెపి సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భముగా పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు మాట్లాడుతూ పెద్దపల్లి అసెంబ్లీ బిజెపి అభ్యర్థి టికెట్ అధిష్టానం కేటాయించడంలో ఆలస్యం వలన కార్యకర్తలు అధైర్య పడకుండా ఉండాలని, బిజెపి అభ్యర్థికి టికెట్ కేటాయించిన తరువాత సుల్తానాబాద్ సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని 15 వార్డ్స్,17 బూత్‌లతో ఇంటి, ఇంటికి వాడ, వాడకు తిరిగి బిజెపి అభ్యర్థి గెలుపు కోసం శాయశక్తులా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఎస్ఎన్‌సి వనజ,మండల ఉపాధ్యక్షులు మెండ శంకరయ్య, ఓబిసి మండల అధ్యక్షులు చిట్టవేణి సదయ్య, మండల ప్రధాన కార్యదర్శి వేగోలపు మల్లికార్జున్,జిల్లా బిజెవైఎం కార్యదర్శి బుర్ర సతీష్‌గౌడ్,పట్టణ ఉపాధ్యక్షుడు మాట్యూరి లత, ఎనగందుల సతీష్,ప్రధాన కార్యదర్శి గజభింకర్ పవన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కూకట్ల చంద్రకళ,మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బుర్ర ఉమ, పట్టణ అధికార ప్రతినిధి భూసారపు శ్రీనివాస్, పోచంపల్లి ఈశ్వర్, కామిరెడ్డి శ్రీనివాస్,శక్తి కేంద్రం ఇన్చార్జులు, కార్యదర్శులు వలస సాయికిరణ్,మామిడి శేఖర్, బూత్ అధ్యక్షులు సలిగంటి కొమురయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షులు కావేటి లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జన ప్రభంజనం

- వేములవాడలో అట్టహాసంగా చల్మెడ నామినేషన్
- వేలాదిగా తరలివచ్చిన ప్రజలు



రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 9, (మనం న్యూస్): వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహారావును ఆశీర్వదించడానికి నియోజకవర్గంలోని ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. చల్మెడపై గుండెల నిండా ఉన్న అభిమానంతో వచ్చిన గులాబీ దండుతో వేములవాడ పట్టణం జన ప్రభంజనంగా మారింది. అశేష జన వాహిని సమక్షంలో గురువారం బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహరావు నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ వద్ద నుండి రాజన్న ఆలయం మీదుగా తెలంగాణ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరు కాగా వేములవాడ పట్టణం, అర్బన్, రూరల్ మండలాలతో పాటు అర్బన్, రూరల్, కథలపూర్,మేడిపల్లి, భీమారం, రుద్రంగి, చందుర్తి, కోనరావుపేట మండలాల నుండి సుమారు 20 వేల మంది గులాబీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.ర్యాలీ మధ్యలో ప్రధాన రహదారిలోని అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం తెలంగాణ చౌక్ వద్ద వేలాదిగా తరలివచ్చిన గులాబీ సైన్యం సమక్షంలో రిటర్నింగ్ అధికారికి చల్మెడ నామినేషన్ పత్రాలు అందించారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆయన భావోద్వేగపూరిత ప్రసంగం చేశారు.తనను ఆశీర్వదించడానికి వచ్చిన గులాబీ సైన్యాన్ని చూస్తే మాటలు రావడం లేదన్నారు.ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన అన్నదమ్ములకు, యువకులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నవంబర్ 30న జరిగే ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాబోయే 20 రోజుల్లో గులాబీ సైనికులందరూ కష్టపడి పని చేయాలని కోరారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ పార్టీ కుటుంబ సభ్యులను చూస్తుంటే వేములవాడ గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.పార్టీ సైనికులందరూ ఎవరికి బయపడకుండా,ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా పని చేయాలన్నారు. కష్టపడి పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తను కడుపులో పెట్టి కాపాడుడుకుంటానని భరోసా ఇచ్చారు.అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ సైన్యాన్ని చూస్తే రెండు కళ్ళు సరిపోవడం లేదన్నారు.ప్రతి ఒక్క నాయకుడు,కార్యకర్త వచ్చే 20రోజులు ఎవరి గ్రామాల్లో వారే ఉంటూ ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు తెలంగాణ ఎట్లా ఉండే ఇప్పుడు ఎట్లా ఉందనే విషయాలను ప్రజలకు, వివరించాలని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చేసిన నష్టాన్ని, తెలంగాణపై చేసిన ద్రోహన్నీ ప్రజలకు అర్థం చేయించి, కాంగ్రెస్ నాయకులను ఓడించడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, జడ్పీటీసీలు మ్యాకల రవి, ఏషా వాణి-తిరుపతి, నాగం భూమయ్య, గట్ల మీనయ్య, ఎంపీపీలు బూర వజ్రమ్మ-బాబు, బండ మల్లేశం యాదవ్, చంద్రయ్య గౌడ్, లావణ్య-రమేష్, రేవతి-గణేష్, స్వరూప-మహేష్, ఉమా-రత్నాకర్ రావులతో పాటు పట్టణ కౌన్సిలర్లు, ఆయా మండలాల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, దాదాపు 20 వేల మంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిగా రసమయి నామినేషన్ దాఖలు

మానకొండూరు, నవంబర్ 9, (మనం న్యూస్): మానకొండూరు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రసమయి బాలకిషన్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా చెరువుకట్ట సమీపంలోని అంబేద్కర్ విగ్రహం నుండి భారీ ర్యాలీతో బయలుదేరి ఆర్వో కార్యాలయంలో జివి రామకృష్ణారావు, కేతిరి దేవేందర్ రెడ్డి, ముద్దసాని శ్రీధర్ రెడ్డి లతో కలిసి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఆరిజన్ డెయిరీ నిర్వాకురాలు శేజల్

బెల్లంపల్లి, నవంబర్ 9, (మనం న్యూస్): ఆరిజన్ డెయిరీ నిర్వాహకురాలు శేజల్ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తనను లైంగిక వేధింపులకు గురిచేసిన బెల్లంపల్లిలో దుర్గం చిన్నయ్యను ఓడగొట్టడమే తన కర్తవ్యమన్నారు. మహిళల జీవితాలతో చెలగాటమాడుతున్న చిన్నయ్యను నియోజకవర్గ ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూరిబాబు, ముని మంద రమేష్ పాల్గొన్నారు.

